రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557



జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం




జిల్లా వార్తలు


శుక్రవారం | 10-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 640 పేజీలు: 2 వెల : రూ.7


# పత్రికా స్వేచ్ఛ పేరుతో.. రాధాకృష్ణ

# రాక్షస రాతలు

* మహిళలపై రాధాకృష్ణ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమైనవే! * సీఎం,డిప్యూటీ సీఎం ఎందుకు నోరు మెదపటం లేదు? * ఏబీఎన్ రాధాకృష్ణ బేషరతుగా క్షమాపణ చెప్పాలి * వైసీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ * కందుకూరు పోలీసులకు ఫిర్యాదు






**కందుకూరు, ఏప్రిల్ 9 (జాతీయ వార్త):** పత్రికా స్వేచ్ఛ పేరుతో ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ చెత్త రాతలు రాస్తున్నాడని , మహిళలను ఉద్దేశించి చేసిన అసభ్యకర వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఏమాత్రం సభ్యత సంస్కారాలు ఉంటే తక్షణమే ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలకు క్షమాపణ చెప్పాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. రాధాకృష్ణ జర్నలిజం వృత్తిలో ఉంటూ సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడుతున్నారని వైఎస్ఆర్సిపి నేతలపైన వారి కుటుంబ సభ్యుల పైన సిగ్గులేని వ్యాఖ్యలు చేస్తున్నాడు, ఇంత నీచానికి ఒడిగట్టిన రాధాకృష్ణ బేషరతుగా తప్పును అంగీకరించాల్సిందేనని అన్నారు. గురువారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌కు ఏబీఎన్ రాధాకృష్ణపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ ఏబీఎన్ టెలివిజన్, ఆంధ్రజ్యోతి పత్రిక ఎండీ రాధాకృష్ణ అత్యంత ప్రమాదకరమైన జర్నలిజాన్ని ప్రోత్సహిస్తున్నడన్నారు. కొత్త పలుకులు పేరుతో చెత్త పలుకులు రాస్తున్నారన్నారు. మహిళలను అవమానపరిచి అసభ్యంగా అగౌరవంగా వ్యాఖ్యానించడం మహిళల వ్యక్తిత్వాని కించపరిచే విధంగా ఉందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ ప్రజలలో మంచి స్పందన రాగానే ఆ చర్చను పక్కదారి పట్టించాలని దురుద్దేశంతో రాధాకృష్ణ డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తూ తప్పుడు రాతలు ప్రచారాలు చేయడమే కాకుండా దూషణలకు దిగుతున్నారన్నారు. ఈ విధమైన పనికిమాలిన పనులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటువంటి జుగుప్సాకరమైన వ్యాఖ్యలను ఖండించకపోగా సీఎం, డిప్యూటీ సీఎం కనీసం నోరు కూడా మెదపకుండా ఉన్నారంటే అది వారి పిరికితనానికి పరాకాష్టని అన్నారు. మహిళలపై రాధాకృష్ణ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమైనవేనని అన్నారు. ఏబీఎన్ ప్లాట్ ఫారమ్‌లలో విస్తృతంగా ప్రచారం కావడం వలన ఈ దూషణాత్మక వ్యాఖ్యలు ప్రజల్లో వ్యాప్తి చెంది ప్రజల మధ్య విభేదాలు శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున దీనికి కారణమైన ఎడిటర్, మేనేజ్మెంట్, యాంకర్ ఇతర బాధ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయవలసినదిగా కోరుతున్నామన్నారు. తప్పుడు భావజాలాన్ని ప్రచారం చేసిన వారిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వరరెడ్డి, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, జిల్లా సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, లింగసముద్రం మండల ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య, జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు గుత్తా గోపి, కందుకూరు నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు నలమోతు చంద్రమౌళి, నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరు కోటేశ్వరరావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యరమాల నాగభూషణం, నియోజవర్గ మహిళ అధ్యక్షురాలు తుళ్లూరి ఆదిలక్ష్మి, నియోజకవర్గ అంగన్వాడీ విభాగం అధ్యక్షులు దేవరకొండ ఆదిలక్ష్మి, కందుకూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు కొత్తగొర్ల వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

## ప్రకాశం




## వక్ఫ్ బోర్డ్ భూములు స్వాధీనం

**వలేటివారిపాలెం, ఏప్రిల్ 9 (జాతీయ వార్త):** ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ హాజీ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు ఇన్చార్జి సూపరింటెండెంట్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన వలేటివారిపాలెం గ్రామంలో ఉన్న వక్ఫ్ బోర్డ్ భూమిని గురువారం స్వాధీనం చేసుకున్నారు. సర్వేనెంబర్ 80లో ఉన్న సుమారు 13ఎకరాల 80 సెంట్లు భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఇతరులు ఎవరు ఈ భూమిలో ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించరాదని హెచ్చరిక చేశారు. ఈ భూమి వలేటివారిపాలెం గ్రామంలోని అషూర్ ఖానా పీర్ల దేవస్థానముకు సంబంధించినదిగా వక్ఫ్ బోర్డు బాధ్యులుపేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమిని త్వరలో వేలంపాట నిర్వహించి మూడు సంవత్సరాలు లీజుకు ఇవ్వబడుతుందని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ భూమి స్వాధీన నిర్వహణలో ఇన్చార్జి సూపరింటెండెంట్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ తోపాటు వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ షేక్ కుధావన్, షేక్ షాదిక్, ప్రకాశం జిల్లా వక్ఫ్ బోర్డ్ సర్వేయర్ షేక్ అషాక్, ఓఎస్ సయ్యద్ అమీన్, సహాయకులు షేక్ బషీర్ పాల్గొన్నారు.

## జనాభా గణన శిక్షణా తరగతుల నిర్వహణ




**ఉలవపాడు, ఏప్రిల్ 9 (జాతీయ వార్త):** ఉలవపాడు మండలంలో గవర్నమెంటు హై స్కూల్‌లో జన గణన-2027 లో భాగంగా మొదటి బ్యాచ్ ఎనిమిరేటర్లు, సూపర్వైజర్‌లకు జనాభా గణనపై శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. సెన్సస్ చార్జి ఆఫీసర్ అయిన తహశీల్దార్ ఏ వి రవి శంకర్ మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు పి వెంకట రమణయ్య, పి వి రత్నం శిక్షణ ఇచ్చారు. ఫీల్డ్ ట్రైనర్ లు పున్నేపల్లి శ్రీనివాసులు, షేక్ బాబ్జీ ఎనిమిరేటర్లకు సూపర్వైజర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు.

## చలివేంద్రం ప్రారంభం




**లింగసముద్రం, ఏప్రిల్ 9 (జాతీయ వార్త):** మండల కేంద్రమైన లింగసముద్రంలోని రామకృష్ణాపురం గ్రామంలో కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా యాదవ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాటమరాజు చలివేంద్రాన్ని కందుకూరు వైసిపి ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం ప్రారంభించారు. వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు దాహాన్ని తీర్చడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, వైసీపీ మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వరరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, ఎంపీటీసీ సభ్యులు దగ్గు వెంకటేశ్వర్లు, దిడ్డి మధు, బొచ్చు మధు, దిడ్డిమదన్, దండిబోయిన మదన్,ఒంటెల శ్రీనివాసులు, ఎందోటి పెదమాల్యాద్రి, కాలేశా, సయ్యద్ షరీఫ్,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంగన్వాడీలిచ్చే వేతనాలలో..

# కోతవిధింపు తగదు

✻ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్






**ఉలవపాడు, ఏప్రిల్8 (జాతీయ వార్త):** అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వేతనాలను పెంచాలని, గ్రాట్యుటీకి నిబంధనలు రూపొందించి అమలు చేయాలని, అంగన్వాడి హెల్పర్ల ప్రమోషన్ల కొరకు ఇచ్చిన జీవో నెం.5 ను రద్దు చేయాలని ఫిబ్రవరి 27 నుండి మార్చి 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ తెలిపారు. ఈ ఆందోళన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై నిర్బంధం ప్రయోగించడం, అంగన్వాడీలకు ఇచ్చే వేతనాలలో కార్యకర్తలకు 11,500 గాను 9875 ను, హెల్పర్లకు 7,000 గాను 6,250 మాత్రమే ఇచ్చి, మిగతావి కోత విధించిందని పేర్కొన్నారు.మార్చి 2మాత్రమే సెలవు పెట్టి విజయవాడలో జరిగే ఆందోళనలో పాల్గొన్నారని, మిగతా రోజులలో డ్యూటీ చేస్తూ, ఆందోళనలను చేశామని తెలిపారు. డ్యూటీ చేసిన రోజులలో కూడా వేతనాలలో కోత విధించడం సరైనది కాదని ప్రభుత్వాన్ని, ఐసిడిఎస్ ఉన్నతాధికారులను హెచ్చరించారు. ఎన్నికలకు ముందు అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే, ఆ సమ్మె శిబిరాల వద్దకు వచ్చి మీకు న్యాయం చేస్తాం, మీ వేతనాలు పెంచుతామని చెప్పిన తెలుగుదేశం నాయకుల హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం హయాంలో 42 రోజులు సమ్మె చేస్తే, సమ్మె కాలానికి వేతనాలైనా చెల్లించారని, ఈ ప్రభుత్వ హయాంలో ఆందోళన చేస్తుంటే ఆందోళనలకు వెళ్లకుండా అంగన్వాడీలను అడ్డగించడం, దమనకాండ చేయటం, వేతనాలలో కోత విధించడం వంటి పద్ధతులతో అంగన్వాడీలను బెదిరించాలని అనుకోవటం అవివేకమని పేర్కొన్నారు. కోత విధించిన వేతనాలను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనకు వెనకాడబోమని హెచ్చరించారు. ఈనెల 15న ఒంగోలులో జరిగే జిల్లా మహాసభకు జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలు తరలిరావాలని కోరారు. 14న శ్రామిక మహిళ జిల్లా సదస్సుకు జిల్లాలోని శ్రామిక మహిళలందరూ హాజరుకావాలని కోరారు. ఈనెల 17,18,19 తేదీలలో నంద్యాలలో జరిగే సిఐటియు 17వ రాష్ట్ర మహాసభల్లో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి, ఉద్యమాల రూపకల్పన చేస్తామని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు ఉలవపాడు మండల కమిటీ సమావేశం గురువారం సాయంత్రం ఉలవపాడు అంబేద్కర్ నగర్‌లో సి. హెచ్.ఇందిరావతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, సీఐటీయూ ఆర్ వీ. ఎస్. ఎన్ సత్యనారాయణ, అంగన్వాడి, ఆశా రంగాల నుండి నాళం శ్రీదేవి, ఎస్ గీత, జె ప్రవీణ, కె తిరుపతమ్మ,ఎ మార్తమ్మ, కే సుగుణ కుమారి, ఎం జయమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉలవపాడు పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్మికులు సిఐటియుసంఘంలో సభ్యులుగా చేరారు.


## పాజర్ల గ్రామాన్ని పరిశీలించిన జడ్పీ సీఈవో

**గుడ్లూరు, ఏప్రిల్9 (జాతీయ వార్త):** జల సురక్ష మిషన్ కార్యక్రమంలో భాగంగా పాజర్ల గ్రామపంచాయతీ నందు జరుగుచున్న కార్యక్రమాలను జిల్లా పరిషత్ సీఈవో బి చిరంజీవి పరిశీలించారు. గ్రామంలో శానిటేషన్ యాక్టివిటీ కార్యక్రమాలను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల వద్ద నిర్వహించుచున్న కార్యక్రమాలను పరిశీలించి, స్వచ్ఛ రథం పనితీరును, ఇంటింటి నుండి పొడి చెత్తను సేకరించే విధంగా సూచనలు చేశారు. అనంతరం జలధార - జలహారతి కార్యక్రమము అమలులో భాగంగా పనుల గుర్తింపు కార్యక్రమాన్ని చేపడుతున్న ఇంజనీరింగ్ సహాయకులకు గుడ్లూరు పెద్ద చెరువు వద్ద పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై వెంకటేశ్వరరావుతో పాటు డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, నరేష్, ప్రసాద్, ఇరిగేషన్ ఏఇ సీతారామయ్య, ఇంజనీరింగ్ సహాయకులు, నాయకులు పువ్వాడి వేణు,మేకపోతుల రాఘవులు పాల్గొన్నారు.




### పలు శుభకార్యాలకు..

## మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్



**కందుకూరు, ఏప్రిల్ 9 (జాతీయ వార్త):** నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ గురువారం హాజరయ్యారు. కందుకూరు పట్టణంలోని కనిగిరి రోడ్, శ్రీరామ్ నగర్ లో గొర్రె నారాయణ, కవితల నూతన గృహ ప్రవేశం, సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. అలాగే కందుకూరు మండలం ఓగూరు గ్రామ వైయస్ఆర్ సీపీ నాయకుడు చీమల వెంకట రాజా ఆహ్వానం మేరకు చీమల వెంకటేశ్వర్లు, శ్రీదేవి ఏకైక పుత్రిక సంధ్యారాణి, వంశీకృష్ణ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



### గృహప్రవేశ కార్యక్రమంలో

## ఎమ్మెల్యే ఇంటూరి దంపతులు



**వలేటివారిపాలెం, ఏప్రిల్ 9 (జాతీయ వార్త):** వలేటివారి పాలెం మండలం లింగపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు గొర్రెపాటి శ్రీను నూతన గృహప్రవేశం, కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్డు 6వ లైన్‌లో గురువారం జరిగింది. గృహప్రవేశానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య హాజరయ్యారు, గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రూరల్ మాజీ అధ్యక్షులు నార్నే రోశయ్య పాల్గొన్నారు.



## 26 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు

**గుడ్లూరు, ఏప్రిల్ 9 (జాతీయ వార్త):** ప్రధానమంత్రి మాతృ వందన యోజన కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 26 మంది గర్భవతులకు వైద్యాధికారి అజయ్ బాబు, డాక్టర్ రమ్య దీపిక, వైద్య సిబ్బంది వైద్య సేవలు అందజేశారు. గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధి అజయ్ బాబు గర్భవతులకు, వైద్య సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేశారు. కాపులూరి అశోక్ పండ్లు, వేరుశనగ ముద్దలు ఇతర బలవర్ధక ఆహారము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546